AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.21/2023/SP/TS** **Date: 02-06-2023**

# మే 13 నాడు జరిగిన రాష్ట్ర స్థాయి (ఆన్ లైన్) సమావేశంలో జోనల్ అధ్యక్షులు Prof E ముకుందన్ గారు సంస్థ బాధ్యులకు ఇచ్చిన సూచనలు:

అందరికీ సాయిరాం!

ప్రతీక్షణం మనల్ని వెన్నంటి నడిపించి, స్వామివారి యొక్క పథంలోనే ఉండేలా అనుగ్రహించమని స్వామివారిని మనస్పూర్థిగా ప్రార్థిస్తున్నాను.

రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వెంకట్రావు గారికి, సమావేశంలో ఉన్న అందరికి సాయిరాం. ఈ సమావేశానికి 144 మంది రావడం ఎంతో ఆనందంగా ఉంది. మీ అందరితో మాట్లాడడం, ఇంటరాక్ట్ అవడం ఒక సువర్ణ అవకాశంగా భావిస్తున్నాను.

## రెండు ముఖ్యమైన ప్రశ్నలు మన ముందున్నాయి :

1) మనము మన బెస్ట్ ఇస్తున్నామా ?
2) మనం చేసే సంస్థాగత పనుల వలన గానీ, మన జీవితంలో ఆచరించే విధానాల పట్ల గానీ స్వామివారు ఆనందంగా ఉన్నారా ?

ఈ రెండు ప్రశ్నలకు సమాధానం 'yes' (అవును) అయితే మనం చాలా సంతోషించాల్సిందే. ఎందుకంటే మనం స్వామి పథంలో ఉన్నట్టు లెక్క.

## మన బాధ్యత ఏమిటి ?

బృందావన్ ఆశ్రమం శ్రీ రామబ్రహ్మం గారి గురించి వినే ఉంటారు. 6 1/2 అడుగుల పైగా ఎత్తు ఉన్న రామబ్రహ్మంగారు ఏ సమయంలోనైనా స్వామివారి రూముకు వెళ్ళే చనువుగల భక్తులు. ఒకసారి, స్వామివారు తాము ధరించే అంగరఖా (Robe) ఇచ్చి దానిని ధరించమని రామబ్రహ్మంగారిని అడిగారు. రామబ్రహ్మంగారు కాస్సేపు చాలా అయోమయంలో పడ్డారు. ఎందుకంటే శారీరకంగా

స్వామివారి శరీరంతో పోలిస్తే రామబ్రహ్మంగారి చాలా పొడవు మరియు లావుగల వ్యక్తి. కానీ వెంటనే సందేహాలన్నీ కూడా మరచి స్వామివారి ఆజ్ఞ ప్రకారం ఆ రోబ్ ను తన ధరించడం మొదలు పెట్టారు. అది సరిపోకపోతే, "స్వామీ! ఇది నాకు సరిపోవడం లేదు" అని స్వామికి విన్నవించినారు. అప్పుడు స్వామివారు 'ధరించు' అని ఆదేశించారు. రామబ్రహ్మంగారు అంగరఖా ధరించడం ప్రారంభించగానే, వారి శరీరానికి తగ్గట్టుగా పెరగడం మొదలై, పూర్తిగా అంగరఖా సరిపోటింది. ఈ సంఘటన నుంచి మనం నేర్చుకోవలసిన ముఖ్యమైన సందేశం ఏమిటంటే, స్వామివారు చెప్పిన ఆదేశాలను తూ.చ. తప్పకుండా మనం పాటిస్తే మిగిలినవన్నీ స్వామివారు చూస్తారు.

రెండవ సంఘటన - ఒకసారి గోదావరి నది దాటవలసిన సంఘటన - కొద్ది మంది భక్తులతో స్వామివారు గోదావరినదిని దాటుతున్నారు. గోదావరినది ఆ సమయాన ఉప్పొంగి ప్రవహిస్తున్నది కావున, కలెక్టరుగారు అనుమతి ఇవ్వలేదు. ఏమీ కాదని స్వామివారు అధికారులకు భరోసా ఇచ్చారు. ఆ గోదావరి నదిలో పడవమీద ప్రయాణిస్తున్నప్పుడు చాలా ఉధృతంగా గోదావరి ఉప్పొంగి ప్రవహిస్తున్నది. దాంట్లో ఉన్న భక్తులందరూ ఎంతో భయంతో ఉన్నారు. స్వామివారు వారందరినీ ఒకసారి కళ్ళు మూసుకొమ్మని చెప్పారు. కొన్నినిముషాల తరువాత తిరిగి కళ్లు తెరువమని స్వామివారు ఆదేశించారు. ఆ లోపు వారు గోదావరి అవతలి ఒడ్డుకు చేరుకుని ఉన్నారు. ఈ సంఘటనద్వారా మనకు అందిన సందేశమేమిటంటే భగవంతుడు తోడుగా నీడగా ఉంటే అసాధ్యమైనది ఏదీ లేదు. అన్నీ సాధ్యమే.

క్రొత్త విద్యార్థులు జూన్ లో బృందావనంకు వచ్చినపుడు స్వామివారు వారి మధ్య నడుస్తూ, "ఎక్కడినుంచి వచ్చావు" అని ఒక పిల్లవాడిని అడిగారు. సర్వాంతర్యామి యైన స్వామి ఈ ప్రశ్న ఎందుకు అడుగుతున్నారు అని సందేహిస్తూ, "మదనపల్లి నుంచి వచ్చాను" అని అన్నాడు. అపుడు స్వామివారు, మదనపల్లిలో ఒక హాస్పిటల్ గురించి చెప్పి, దాని ప్రక్కన రోడ్డుగుండా వెళ్తున్నప్పుడు ఒక దేవాలయం ఉందని, దాని ప్రక్కన పచ్చరంగుతో పెయింట్ వేసిన ఇల్లు ఈ విద్యార్థిదని చెప్పి అతన్ని ఆశ్చర్యపరచారు.

స్వామివారు ఒక ఎం.బి.ఏ పూర్తయిన విద్యార్థితో, "నేను నీ **WATCH MAN** మరియు **CATCH MAN** గా ఉంటాను అన్నారు. **Watch man** అంటే ఎప్పుడూ కూడా మనం చేస్తున్నవన్నీ స్వామివారు గమనిస్తూ ఉంటారని, **Catch man** అంటే ఇచ్చిన పనిని మనము నెరవేర్చకపోతే స్వామివారు పట్టుకుంటారని మనం అర్థం చేసుకోవచ్చు.

మనందరం కూడా మన 'బెస్ట్' ఎప్పుడూ చేయాలి. మనం 'బెస్ట్' చేస్తే, 'రెస్ట్' - మిగిలింది స్వామివారు చేస్తూ ఉంటారు. మనం మన 'బెస్ట్' ఏ విధంగా చేయగలము? నేను ఎంత చేయగలను? అంత చేస్తున్నానా లేదా? ఎంత చేయగలనో అంత చేస్తే అది బెస్ట్ చేసినట్టు లెక్క.

ఒకానొక బర్త్ డే సందర్భంగా, "ఈ సేవా సంస్థ మీ శ్వాస కావాలి అని" స్వామివారు చెప్పారు. స్వామివారు ఆదేశించిన ప్రతీదీ చేయడమే, స్వామివారిమీద నిజమైన ప్రేమ. ఒక పక్షి ఎగరాలంటే రెండురెక్కలు అవసరమని స్వామివారు ఎప్పుడూ చెప్తూ ఉంటారు. మనకు ప్రస్తుతము రెండు రెక్కలుగా భావిస్తున్నవి :

1) డివోటీ కాంటాక్ట్ ప్రోగ్రాం - మన పరిధిలో ఉన్న భక్తులని మాటి మాటికి కలిసి సంస్థకి వచ్చేలా చూడడము.
2) సంస్థను వ్యాప్తిచేయడము.

శతజయంతి ఉత్సవాలలో భాగంగా మనం చేసే అతి ముఖ్యమైన ఈ పేర్కొనబడే కార్యక్రమాల మీద దృష్టి పెట్టవలసి యున్నదని అందరినీ కోరుతున్నాను.

1) సమితికి హాజరయ్యే భక్తుల వివరములు రిజిస్టరులో భద్రపరచవలెను.
2) ప్రతి సమితివారు ఇటువంటి రిజిస్టర్లు పెట్టినట్లు, వాటిని మెయింటైన్ చేస్తున్నట్లు అప్ డేట్ చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కాలానుగుణంగా పరిశీలించవలెను.
3) సమితిలో ఒక్కొక్క ఏరియాలో ఉన్న భక్తులతో అనుసంధానం కలిగి ఉండేలా ఒక క్రియాశీల కార్యకర్తకు బాధ్యతలు అప్పగించవలెను.
4) జిల్లా అధ్యక్షులందరు ప్రతినెల జిల్లాస్థాయి సమావేశం, సమితి కన్వీనర్లు ప్రతినెల సమితి స్థాయి సమావేశం తప్పకుండా జరిగేలా చూడాలి.
5) సమావేశం చక్కగా జరిగేలా ముందే ఒక అజెండా రూపొందించుకొని, సమావేశములో ఏమేమి చర్చిస్తాం అన్నది నిర్ణయించుకోవాలి.

జిల్లా అధ్యక్షులకు ఇచ్చిన హ్యాండ్ బుక్ ని ఏ విధంగా వినియోగించాలి అన్న విషయం ఇప్పుడు మాట్లాడుకుందాము :

ప్రతి నెలలో చేసిన కార్యక్రమములను అనగా, ఎన్ని కొత్త సమితులు, కొత్త భజన మండలులు ప్రారంభమయ్యాయి ? ఎన్ని DCP - డివోటీ కాంటాక్ట్ ప్రోగ్రాములు ఏ విధంగా చేసాము ? ప్రతీదీ కూడా మనము నోట్ చేసుకుంటూ మార్క్ చేసుకుంటూ ఉండాలి.

ఈ విధంగా నోట్ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటంటే - ఎన్ని సమితులలో నగర సంకీర్తన జరుగుతోంది, ఫ్యామిలీ నారాయణ సేవ జరుగుతోంది, ఇది ఎంత పర్సంటేజ్ ఉంది, రోజు రోజుకూ పెరుగుతోందా లేదా అని పరిశీలించి ఇది పెరిగేలా కార్యక్రమాలు చేపట్టే విధంగా ఇది ఉపయోగపడుతుంది. ప్రతీనెలా ఈ విధంగా ప్రతీ కార్యక్రమము యొక్క ప్రోగ్రెస్ 25 వ తేదీకి రాష్ట్రఅధ్యక్షుల వారికి పంపవలసి ఉంటుంది. 5 నిముషాలలో ఈ ప్రోగ్రెస్ పూర్తి చేసేలా ఒక గూగుల్

షీట్ రాష్ట్ర అధ్యక్షులద్వారా మీకు అందించబడుతుంది. నెల పూర్తి కాగానే పూర్తి చేసిన రిపోర్ట్ స్వామివారి వద్ద ఉంచి, స్వామివారికి సమర్పించి, స్వామివారిని ప్రార్థించి రాబోయే నెలలలో ఇంకా చక్కగా జరిగేలా అనుగ్రహించమని ప్రార్థించి పంపాలి.

శతజయంతి వేడుకలలో భాగంగా ముఖ్యమైన 3 కార్యక్రమములు జాతీయ వ్యాప్తంగా చేపడుతున్న విషయం తెలిసినదే :

1) కుటుంబ సభ్యులంతా కలిసి నారాయణ సేవ – Family based Narayanaseva
2) శ్రీ సత్యసాయి ప్రేమతరు – Tree plantation
3) కోరికలపై అదుపు – Ceiling on desires

కుటుంబపరంగా చేసే నారాయణసేవలో జిల్లా అధ్యక్షులందరూ, ప్రతీ సమితి కన్వీనరుకు, అన్ని సమితులలో ఉన్నవారికి ఉత్సాహ ప్రోత్సాహాలను అందించి ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా చూడాలి. "శ్రీ సత్యసాయి ప్రేమతరు" కార్యక్రమం ఇప్పుడు రాబోయే వర్షాకాలములో వర్షాలు పడే రెండు మూడు రోజుల ముందు ఒకేసారి అన్ని సమితులలో వేలాదిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురించి దృష్టి పెట్టాల్సిందిగా సూచన. మిగిలిన రెండింటి మాదిరి ఈ కోరికలపై అదుపు – COD అనేది అంత సులభం కాక పోయినా సాధనా క్యాంపుల ద్వారా, స్టడీ సర్కిల్ల ద్వారా, చిన్న చిన్న ఉపన్యాసముల ద్వారా, చిన్న చిన్న వీడియోల ద్వారా అందరికీ "కోరికలపై అదుపు" మీద అవగాహన కల్పించవచ్చు.

మరొక అంశము శ్రీ సత్య సాయి గ్రూమింగ్ ఫర్ ఎక్సలెన్స్ – :

స్వామి వారి దయతో 11th క్లాస్ పిల్లలకు 2 సంవత్సరముల కోర్స్ వలె, 12th క్లాస్ పిల్లలకు 1 సంవత్సరము కోర్స్ వలె గ్రూమింగ్ ఫర్ ఎక్సలెన్స్ కార్యక్రమం చేపడదామని అనుకుంటున్నాము. గురుపూర్ణిమ – 3rd జూలైనాడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేలా అనుగ్రహించమని స్వామివారిని ప్రార్థిస్తున్నాము. అన్ని శ్రీ సత్యసాయి స్కూల్స్ మరియు మనకు అనుకూలంగా ఉన్న అన్ని స్కూల్స్ పిల్లలకు ఈ విషయం గురించి చెప్పి 11th మరియు 12th స్టూడెంట్స్ ను ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. రాష్ట్ర విద్యావిభాగ సమన్వయకర్తలు ఈ అంశము మీద దృష్టి సారించవలసినదిగా సూచన. ఈ కోర్స్ లో అకాడెమిక్ గా ఏ విధంగా ఇంప్రూవ్ అవ్వవచ్చు మరియు వ్యక్తిగతంగా – పర్సనాలిటీ డెవలప్మెంట్ గా దీంట్లో అనేక తరగతులు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ మీద, కమ్యూనికేషన్ స్కిల్స్ మీద కూడా వివిధ అంశాలు నిర్వహించబడతాయి. ఈ గ్రూమింగ్ ఫర్ ఎక్సలెన్స్ లో సేవాభావం పెంపొందించే విధంగా కొన్ని అంశములు, ధర్మబద్ధంగా, ధర్మపథంలో ఏ విధంగా నడవాలి అనే అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వబడుతుంది. 20th June వరకు ఈ విద్యార్థుల లిస్ట్ అంతా కూడా సిద్ధంగా ఉండేలా చూడాలని సూచన.

## ఎస్సే రైటింగ్ - వ్యాస రచన పోటీలు:

తెలంగాణ నుంచి క్రిందటి సంవత్సరం 2 లక్షలకు పైగా విద్యార్థులు వ్యాసరచనలో పాల్గొనడం సంతోషకరం. ఈ సంవత్సరం 3 గ్రూపులుగా - 8th, 9th, 10th క్లాసులు ఒక గ్రూపుగా, 11th,12th, ఒక గ్రూపుగా, ఆ పై డిగ్రీ లాంటి కాలేజీలు ఇంకో గ్రూపుగా - 3 గ్రూపులుగా ఈ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తాము. 1st జూలై నుంచే విద్యార్థులతో కాంటాక్ట్ అయ్యే విధంగా అందరూ చూడాలి. స్వామివారి దయవలన ఈ వ్యాసరచన పోటీలు ఆగస్ట్, సెప్టెంబర్ నెలలలో మనము నిర్వహిస్తాము. దీనిని అక్టోబర్ నెలలో పేపర్లు దిద్దుతాము. ఫలితాలు నవంబర్ 1 న విడుదల చేస్తాము. ఈసారి వ్యాసరచన నిర్వహించే పాఠశాల విద్యార్థులకు మరియు వారి గురువులకు కూడా మానవతా విలువలపై శిక్షణ ఇస్తాము. పేరెంట్స్ కి పేరెంటింగ్ మీద శిక్షణ తరగతులు నిర్వహిస్తాము.

## సనాతన సారథి:

సనాతన సారథి చాలా ముఖ్యమైన అంశము. ప్రతీ వారూ కూడా తెలుగు సనాతన సారథిని అధిక సంఖ్యలో తెప్పించుకునేలా ప్రోత్సహించాలి. ఇంగ్లీష్ వచ్చిన వారందరూ కూడా ఇంగ్లీష్ సనాతన సారథిని అధిక సంఖ్యలో తెప్పించుకునేలా ప్రోత్సహించాలి. ఎందుకంటే 5500 మాత్రమే ఇంగ్లీష్ సనాతన సారథికి చందాదారులు ఉన్నారు.

ఈ సమావేశం అయిన తరువాత అనుకూలంగా ఉన్న సమయంలో, రాష్ట్ర అధ్యక్షుల అనుమతితో జిల్లా అధ్యక్షులు, సమితి కన్వీనర్లు, సమితి కోఆర్డినేటర్లతో ఒక మీటింగ్ ఏర్పరిచి ఈ విషయాలన్నీ తెలియపరచాలి. దీనికి సంబంధించిన అన్ని పనులు, ఫాలో అప్ (follow up) తో సహా అన్నీ కూడా జూన్ మొదటి వారములో పూర్తి కావాలి.

## చాలా "ముఖ్యమైన" విషయం సంస్థ యొక్కవ్యాప్తి :

## సంస్థను ఏ విధంగా వ్యాప్తి చేయాలి:

ప్రతి వీధిలో ఒక భజన సెంటర్ ఉండాలని అనేక సంవత్సరాల క్రితమే స్వామివారు ఆదేశించారు. స్వామివారిని ప్రార్థిస్తూ స్వామివారి దయవలన ఎంత చక్కగా ఈ కార్యక్రమం నిర్వహించగలమో ఆ విధంగా మనం చేద్దాం. అసలు భజన సెంటర్ అంటే ఏమిటి?. ఒక గృహములో వారంలో మనం అనుకున్న రోజు, అనుకున్న సమయానికి భజన జరిగితే అది భజన సెంటర్ అని చెప్పవచ్చు. మన సమితిలో ఉన్న సమితి బాధ్యులు, క్రియాశీల కార్యకర్తలు, మన సేవాదళ్ సభ్యుల ఇళ్ళల్లో ఎవరో ఒకరి ఇంట్లో మనం ఈ విధంగా భజన సెంటర్ ప్రారంభించవచ్చు. స్టేట్ మహిళా కోఆర్డినేటర్లు ఈ విషయంలో ముందుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ఎందుకంటే మన సమితిలో ఉన్న ప్రతీ మహిళా, మహిళా బాధ్యుల ఇళ్ళల్లో ముందుగా దీన్ని ప్రారంభించి ఈ కార్యక్రమాన్ని మనం ముందుకు తీసుకెళ్ళవచ్చు. ఎవరింట్లో అయితే ఈ భజన సెంటర్ నిర్వహిస్తున్నామో వారి ఇంట్లో భజన జరిగి

నపుడు చుట్టుప్రక్కల వారందరినీ, ఆసక్తి ఉన్న వారందరినీ కూడా వారు ఆహ్వానించాలి. దీంట్లో మహిళా విభాగానికి మనం ఎక్కువగా ప్రాముఖ్యత ఇవ్వదలచుకున్నాము. ఎందుకంటే మహిళలు చాలా చక్కగా ఈ భజన సెంటర్లు నిర్వహిస్తారని నమ్మకం ఉంది.

స్వామివారిని ప్రార్థిస్తూ ఈ కార్యక్రమాన్ని మనం మొదలు పెట్టిన తరువాత గురుపూర్ణిమ లోపు ఇపుడు సమితిలో ఉన్న భజన సెంటర్లు నిర్వహించే వాటి కంటే కనీసం ఒకటైనా ఎక్కువగా అయ్యేలాగా, జన్మదినోత్సవానికి ముందు మరొక రెండు ఎక్కువగా ఏర్పాటు అయ్యేలాగా మనం ముందుకు వెళ్లేలా స్వామివారిని ప్రార్థిద్దాం .స్వామివారి శతజయంతి వేడుకలలో భాగంగా శతజయంతి వేడుకలు పూర్తయ్యే లోపు (ఏడు రాష్ట్రాలు కలిపి) 30,000 భజన సెంటర్లు స్వామివారికి సమర్పిస్తామని ప్రార్థిస్తున్నాము.

ఎక్కడెక్కడైతే ఇటువంటి భజన సెంటర్లలో ఎక్కువ మంది వస్తున్నారో, ఉత్సాహ ప్రోత్సాహాలు ఎక్కువగా లభిస్తున్నాయో అక్కడ బాలవికాస్ తదితర కార్యమాలను ప్రారంభించి మొదట భజన సెంటర్ ను భజనమండలిగా, తరువాత సమితిగా మనం మార్చవచ్చు.

ఈ విధంగా కనీసం 5% వాటినైనా సమితి స్థాయికి మనం తీసుకు వెళ్లేలా ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఎక్కడెక్కడైతే భజన సెంటర్ జరుగుతుందో అక్కడ మాత్రమే హాజరయ్యే వారిని అందరినీ మన సమితిలో జరిగే ఆదివారం / గురువారం భజనకి కూడా రమ్మని ఆహ్వానించి గురువారం భజనలో కూడా ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా మనం చేసుకోవచ్చు.

తెలంగాణలో ఉన్న 31 జిల్లాలలో 5 సమితుల కంటే తక్కువ సమితులు ఉన్న జిల్లాలు ప్రస్తుతం 14 జిల్లాలు ఉన్నాయి. స్వామివారి దయవలన ఈ గురుపూర్ణిమలోపు ఈ జిల్లాలలో కనీసం 5 సమితులు నిర్వహణలో ఉండేలాగా మనం ప్రార్థనతో సాధన చేద్దాం.

ఈ ముఖ్యమైన విషయాలను రాష్ట్రములోని అన్ని సమితి, భజన మండలి మరియు క్రియాశీల సభ్యులవరకు చేర్చు బాధ్యత ప్రతి జిల్లా అధ్యక్షులు, సమితి కన్వీనర్లపై ఉన్నది.

జై సాయిరాం

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు